## గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ కె. సురేందర్

## క్రిమినల్ పిటిషన్ నెం.58/2023 మరియు 61/2023

**ఉమ్మడి ఉత్తర్వు:-**

తేదీ 09-12-2022 న అడిషనల్ జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్, సంగారెడ్డి ద్వారా పి.ఆర్.సి.నెం.31/2022 మరియు పి.ఆర్.సి.30/2022 లో జారీ చేయబడిన డాకెట్ ఉత్తర్వును రాద్దు చేయాలని కోరుతూ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, 1973 (క్లుప్తంగా సి.ఆర్.పి.సి) లోని సెక్షన్ 482 క్రింద ఈ క్రిమినల్ పిటిషన్లను, పిటిషన్ దారులు-నిందితులు దాఖలు చేశారు మరియు ఫిర్యాదును పి.ఆర్.సి. కు బదులుగా సి.సి లాగా నమోదు చేయాలని అదనపు మెజిస్ట్రేట్ కు సూచిస్తూ మరియు అదే విషయాన్ని మెజిస్ట్రేట్ కోర్టు ద్వారా విచారణ జరపవలెనని సూచించగలరు.

2. పిటిషనర్లు - నిందితుల తరపున ప్రాజ్ఞ న్యాయవాది మరియు ప్రతివాది - రాష్ట్రము తరపున అదనపు ప్రభుత్వ న్యాయవాది వాదనలు విన్నాము.

3. తేదీ 29-01-2023 (క్రిమినల్ పిటిషన్ నెం.58/2023) మరియు తేదీ 16-02-2022 (క్రిమినల్ పిటిషన్ నెం.61/2023) ద్వారా ఎనలాప్రిల్ మాలిమెట్ మాత్ర పేరు - లాప్రిల్ ను తాను స్వాదీనపరుచుకొన్నట్లు మరియు విశ్లేషణకు పంపించినట్లుగా పేర్కొంటూ, డ్రగ్ ఇన్స్పెక్టర్ పిటిషనర్లు/నిందుతులు నెం.1 నుండి 4

లకు వ్యతిరేకంగా ఫిర్యాదు ధాకలు చేశారు. ఈ రెండు కేసుల్లో ఈ డ్రగ్ ప్రామాణిక నాణ్యతతో లేదు అని నివేదికలు అందాయి, ఎందుకనగా ఈ డ్రగ్ యొక్క "అస్సే" మరియు "డిస్సల్యుషన్" అనే పరీక్ష పరిమితులకు సంబందించి ఐ.పి. లక్షణాలను అందుకోలేకపోయింది. దీని ప్రకారం, రెండు వేర్వేరు తేదీలలో స్వాధీనం చేసుకున్నందుకు డ్రగ్ ఇన్స్పెక్టర్ రెండు వేర్వేరు ఫిర్యాదులను దాఖలు చేశారు.

4. సెషన్స్ కోర్ట్ ద్వారా విచారించదగినటువంటి ఫిర్యాదును స్వీకరించిన మెజిస్ట్రేట్ దీనిని డ్రగ్స్ మరియు కాస్మోటిక్స్ చట్టంలోని సెక్షన్ 27(డి) కింద శిక్షార్హమైన నేరానికి గానూ దీనిని పి.ఆర్.సి నెం.30/2022 మరియు పి.ఆర్.సి.నెం.31/2022 లుగా నమోదు చేశారు.

5. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం కింద శిక్షార్హమైన 'కల్తి డ్రగ్స్" లేదా "నకిలీ డ్రగ్స్" లకు సంబందించిన కేసులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెషన్స్ కోర్ట్ ద్వారా విచారింపదగినవని పిటిషనర్ యొక్క ఏకైక అభ్యర్థన. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం లోని సెక్షన్ 36-ఎబి కు అనుగుణంగా ఈ డ్రగ్ నకిలీ కానీ లేదా కల్తీ చెందనిదిగా మరియు "ప్రామాణిక నాణ్యత లేని" డ్రగ్ గా గుర్తించబడినందున పిటిషనర్ కు వ్యతిరేకంగా ఆరోపించబడిన నేరం మెజిస్ట్రేట్ కోర్ట్ ద్వారా విచారించదగినవి.

6. ఈ కేసును మెజిస్ట్రేట్ విచారించాలన్న పిటిషనర్ల వాదనలతో మెజిస్ట్రేట్

ఏకీభవించలేదు.దిగువ న్యాయస్థానంలో, పిటిషనర్లు వారి వాదనలకు మద్దతుగా " మెస్సెర్స్ రాచెయ్ ఫార్మా లిమిటెడ్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం" తీర్పు పై ఆధారపడినారు , ఏదేమైనా పైన పేర్కొన్న తీర్పును పరిగణలోనికి తీసుకున్న మెజిస్ట్రేట్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం **హై కోర్ట్ తో సంప్రదింపులు జరిపిన పిదప కల్తీ మరియు నకిలీ డ్రగ్స్** నేరానికి సంబందించిన కేసుల విచారణ మరియు పరిష్కారం కొరకు ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ మరియు సెషన్స్ జడ్జ్ నియమింపబడినారని గుర్తించినారు. తదనుగుణంగా ఈ కేసు సెషన్స్ కోర్టుకు అప్పగించాల్సి ఉంది.

7. డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట్, 1940 క్రింద చాప్టర్ – IV లోని సెక్షన్ 16 డ్రగ్స్ మరియు కాస్మోటిక్స్ యొక్క "నాణ్యతా ప్రామాణీకతలను" ప్రస్తావిస్తుంది.సెక్షన్లు 17–ఎ, 17–బి, 17–సి, 17–డి, 17–ఇ కల్తీ డ్రగ్స్, తప్పుడు బ్రాండెడ్ డ్రగ్స్, నకిలీ డ్రగ్స్, తప్పుడు బ్రాండెడ్ సౌందర్య సాధనాలు మరియు నకిలీ సౌందర్య సాధనాలను ప్రస్తావిస్తుంది.

8. ఈ చట్టం డ్రగ్స్ మరియు కాస్మోటిక్స్ లను " తప్పుడు బ్రాండెడ్", "కల్తీ చెందినవి", "నకిలీ" డ్రగ్స్ లేదా కాస్మోటిక్స్లుగా స్పష్టంగా గుర్తించింది.డ్రగ్ లేదా కాస్మోటిక్ యొక్క నాణ్యతా ప్రామాణికతలు చట్టం లోని సెక్షన్ 16 కింద వివరించబడినాయి.

9. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టములోని సెక్షన్ 36 ఈ క్రింది విధంగా విశదీకరించబడినది.

> సెక్షన్ 13 యొక్క క్లాజులు (ఎ) మరియు (బి), సెక్షన్ 22 యొక్క సబ్–సెక్షన్ (3), సెక్షన్ 27 యొక్క క్లాజులు (ఎ) మరియు (సి), సెక్షన్ 28, సెక్షన్ 28 ఎ, సెక్షన్ 28 బి మరియు సెక్షన్ 30 యొక్క సబ్–సెక్షన్ (ఎల్) యొక్క క్లాజ్ (బి) క్రింద శిక్షార్హమైన మరియు కల్తీ డ్రగ్స్ లేదా నకిలీ డ్రగ్స్ లకు సంబందించిన నేరాల విచారణను కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం హై కోర్ట్ ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి ఒక ప్రకటన ద్వారా అటువంటి సందర్భం లేదా తరగతి లేదా ఇటువంటి మరికొన్ని సందర్భాల కొరకు అటువంటి ప్రాంతము లేదా ప్రాంతాల కొరకు ఒకటి లేదా ఒకటి కంటే ఎక్కువ కోర్టులు ఒక ప్రత్యేక కోర్ట్ గా లేదా ప్రత్యేక కోర్టులుగా నియమించాలి.
>
> (a)
> వివరణ – ఈ సబ్ సెక్షన్ లో " హై కోర్ట్" అనగా ఏ రాష్ట్రం లో అయితే ఒక సెషన్స్ కోర్ట్ ప్రత్యేక కోర్టుగా నియమించబడి అట్టి నియామకానికంటే ముందే తక్షణమే పని చేస్తున్న కోర్టు యొక్క రాష్ట్ర హై కోర్ట్.
>
> ఈ చట్టం క్రింద నేరాన్ని విచారిస్తున్నప్పుడు , ప్రత్యేక న్యాయస్థానం సబ్ సెక్షన్ (ఎల్) లో పేర్కొన్న నేరం కాకుండా ఇతర నేరాన్ని కూడా ప్రత్యేక కోర్ట్ విచారించాలి, దానితో నిందితుడు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 (2/1974) క్రింద అదే విచారణలో అభియోగాలు మోపబడుతాడు.

10. కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదించి, కల్తీ డ్రగ్స్ లేదా నకిలీ డ్రగ్స్ కు సంబంధించిన నేరాల విచారణ కోసం సెషన్స్ కోర్టును ప్రత్యేక కోర్టుగా నియమిస్తుంది

11. ఏ కోర్టు కేసులను విచారించగలదనే దానిపై చట్టము కింద స్పష్టమైన వ్యత్యాసం ఉంది."ప్రామాణిక నాణ్యత లేని డ్రగ్" కు సంబంధించిన కేసులను ప్రత్యేకంగా ఏర్పాటు

చేసిన సెషన్స్ కోర్టు విచారణ చేయవలసి ఉంటుందని ఆదేశం జారీ చేయడంలో మేజిస్ట్రేట్ పొరపాటు చేశారు.డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టము సెక్షన్ 36ఎబి ప్రకారం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెషన్ కోర్టు "కల్తీ" లేదా "నకిలీ" డ్రగ్స్ నేరాలను మాత్రమే విచారించగలదు.

12. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టము సెక్షన్ 27 (డి) కింద శిక్షార్హమైన నేరానికి గరిష్టంగా రెండు సంవత్సరాల శిక్ష విధించబడుతుంది. సి.ఆర్.పి.సి యొక్క షెడ్యూల్– II ప్రకారం; ఒక నేరానికి మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు ఏడు సంవత్స

13. రాలకు మించకుండా ఉంటే, ఆ నేరాన్ని మొదటి తరగతి మేజిస్ట్రేట్ విచారించాలి.డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం లోని సెక్షన్ 36(ఎబి), సెక్షన్ 36 ఎబి క్రింద పేర్కొనబడిన కోర్ట్ విచారించదగిన నేరం తప్ప మిగిలిన శిక్షార్హమైన నేరాలు డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం లోని సెక్షన్ 27(డి) క్రింద సంక్షిప్తంగా విచారించదగినవి. ఏ విధంగా చూసినా ''డ్రగ్ ప్రామాణిక నాణ్యత లేనప్పుడు'' డ్రగ్ యాక్ట్ క్రింద ఈ నేరం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ద్వారా విచారించబడాలి.

14. తదనుగుణంగా, పి.ఆర్.సి.నెం.31/2022 మరియు పి.ఆర్.సి.నెం. 30/2022 లోని మెజిస్ట్రేట్ ఆదేశాలను ఈ విధంగా కొట్టివేస్తున్నాం మరియు మెజిస్ట్రేట్ ను చట్ట ప్రకారం ఈ కేసును విచారించాలని సూచిస్తున్నాము.

15. తదనుగుణంగా ఈ రెండు క్రిమినల్ పిటిషన్లు పరిష్కరించబడ్డాయి.

మిగిలి ఉన్న ఇతర దరఖాస్తులు ఏవైనా ఉంటే అవి ముగించబడినవి.

**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.కె.సురేందర్**

తేదీః10.02.2023
ఎంఎన్వి